COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 4 జనవరి 2019.**

**ఎన్టీఆర్ వైద్య సేవలను వెంటనే పునరుద్ధరించాలి.**

రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రులలో చేస్తున్న సమ్మె నివారించి ప్రజలకు వైద్య సేవలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

ఎన్టీఆర్ వైద్య సేవల బకాయిలు రూ. 500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనందుకు నిరసనగా ప్రైవేటు ఆసుపత్రులు వైద్య సేవలను జనవరి 2 నుండి నిలిపివేశారు. ఈ చర్య వలన రోగులకు వైద్య సేవలు అందించడానికి మరింత జాప్యం జరుగుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో వేగంగా పురోగతి సాధిస్తున్నామని శ్వేత పత్రాలు విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా చేయడంలో విఫలమైంది. తమ బకాయిలను చెల్లించాలని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు గతం నుండి డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే వైద్య సేవలు నిలిపివేతకు కారణమైంది. వెంటనే ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యంతో చర్చలు జరిపి సమ్మెను ఉపసంహరించేలా చేసి ప్రజల వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**ప్రసూతి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కొనసాగించాలి.**

ఈ నెల 1 నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి సేవలు నిలిపి వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సేవలను ప్రైవేటు ఆసుపత్రులకు అప్పగించి ఒక్కో కాన్పుకు రూ. 14,000/- చొప్పున చెల్లిస్తామని ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవడం సరైంది కాదు. ప్రభుత్వ హాస్పిటల్స్‌ని నిర్వీర్యం చేసే చర్యలను విడనాడి, మౌలిక వసతులను కల్పించి మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వ హాస్పిటల్స్‌ని తీర్చిదిద్దాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి